క్లుప్తంగా

కలెక్టర్‌కు వినతి



నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగిందని జిల్లాలో ఉన్న ఎస్‌ఎంహెచ్ హాస్టల్స్ విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు, స్వెటర్స్, డ్రెస్సులు అందించాలని కోరుతూ పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నార పు రాజేశ్వర్ కలెక్టర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మనోజ్, సాయికిరణ్, వినయ్, శజన్, విజయ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

గోసంగిలపై దుష్ప్రచారం మానుకోవాలి



నిజామాబాద్ అర్బన్: గోసంగిలపై చేస్తున్న దుష్ప్రచారాలను మానుకోవాలని జిల్లా గోసం గి కులస్తులు కలెక్టర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోసంగి కులస్తులపై కొందరు గోషికెలు చేస్తున్న ఆరోపణలపై ధ్వజమెత్తారు. గోషికెలు చేస్తున్న ఆరోపణలను అదునుగా తీసుకొని కొందరు వారి రాజకీయ లబ్ధి కోసం నిజమైన గోసంగిలమైన మమ్మల్ని బేడ బుడగ జంగాలుగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గోసంగి కుల స్తులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



మోపాల్: మధ్యాహ్న భోజనానికి వినియోగిం చే సరుకులు, కూరగాయల్లో నాణ్యత పాటిం చాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అం దించాలని ఎంఈవో గేమ్‌సింగ్ సూచించారు. మండలంలోని ముదక్‌పల్లి ప్రాథమిక పాఠశా లను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పరిశీలిం చారు. పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుపట్టికను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెం ట హెచ్‌ఎం దేవిక, ఉపాధ్యాయులు ప్రేమ్ లాల్, పుష్ప, భారతి తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన



ఖలీల్‌వాడి: నగరంలోని నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్, హెల్మెట్‌పై మంగళవారం అవగాహన, ర్యాలీ నిర్వహించారు. బోర్గాం వద్ద వాహనాదారులకు విద్యార్థులు పువ్వులు ఇచ్చి, హెల్మెట్, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. కార్యక్ర మంలో ఎస్సై శ్రీకాంత్, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

30న రైతు సదస్సును విజయవంతం చేయాలి

సుభాష్‌నగర్: మహబూబ్‌నగర్‌లో ఈనెల 30న నిర్వహించే రైతు సదస్సుకు జిల్లాలోని రైతులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రైతులు సంతోషంగా ఉన్నారని, ఆరు గ్యారెంటీల అమలుకు సీఎం రేవంత్‌రెడ్డి కట్టు బడి ఉన్నారని పేర్కొన్నారు. ఏడాది కాలం లోనే రైతులకు రుణమాఫీ, రూ.500 బోనస్, పంటలకు మద్దతు ధర, ఇతరత్రా అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి రైతు ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. 30న మహబూ బ్‌నగర్‌లో నిర్వహించే సదస్సుకు రైతులు తర లివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

వ్యవసాయ భూములకు పట్టాలు ఇప్పించాలి

నిజామాబాద్‌రూరల్: మండలంలోని మల్కా పూర్ తండాలో రెవెన్యూ, అసైన్డ్ భూములైన 179, 180 సర్వే నంబర్‌లో గల భూములకు పట్టాలు ఇప్పించాలని వీడీసీ ప్రధాన కార్య దర్శి విస్లావత్ అరవింద్ ఆర్డీవో రాజేంద్రకుమా ర్‌కు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూప్రక్షాళన కార్యక్రమం చేసినప్పుడు పాత పట్టా పాసు పుస్తకాలకు అనుగుణంగా నూతన పాసుపుస్తకాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తండావాసులు, గ్రామ కమిటీ సభ్యులు గోపాల్‌నాయక్, సంతోష్‌కు మార్ ఉన్నారు.

విచ్చలవిడిగా ఫ్లెక్సీలు



శ్రీనగర్ కాలనీలో మూల మలుపు వద్ద ఉన్న ఫ్లెక్సీ



రోడ్డు పక్కనే వెలిసిన ఫ్లెక్సీ

- మూలమలుపుల వద్ద ఏర్పాటుతో నిత్య ప్రమాదాలు
- పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులు
- ఇబ్బందుల్లో వాహనదారులు

నిజామాబాద్ సిటీ: నగరంలో ఫ్లెక్సీలు విచ్చలవి డిగా ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీ చిన్న కార్యక్రమా నికి ఫ్లెక్సీలు పెట్టడం ప్యాషన్‌గా మారింది. పెట్టిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించకుండా రోజుల తరబడి అలాగే ఉంచుతున్నారు. ఇటీవల ఓ నేత జన్మదినం సందర్భంగా నగరంలో ఎక్కడ పడితే అక్కడ చివరకు రోడ్డుమీద సైతం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. తాజాగా జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాల నీలో పెట్రోల్ బంక్ సమీపంలో ఓ ఫ్లెక్సీ రోజుల తరబడి ఉంటోంది.

ఫ్లెక్సీ రోడ్డుకు దగ్గరలో పెట్టడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు, కాలనీ లోపలి నుంచి వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించడం లేదు. దీంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చి ఢీకొంటున్నాయి. రెండ్రోజులుగా నాలుగు ప్రమా దాలు జరిగాయి. అయినా సంబంధిత వ్యక్తులు వాటిని తొలగించడం లేదు. టౌన్‌ప్లానింగ్ అధికా రులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఫ్లెక్సీలను ఒక్క రోజుకు మించి ఉంచకూడదు అన్న నిబంధ నలు ఎవరూ ఖాతరు చేయడం లేదు. అధికారులు తొలగించినా వెంటనే బెదిరింపులు రావడం షరా మామూలుగా మారిందని అధికారులు వాపోతున్నారు.

పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

నిజామాబాద్ అర్బన్: పీఆర్‌సీని వెంటనే ప్రకటిం చాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాం త్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్టీయూ కార్యా లయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలన్నారు. పెండిం గ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయలన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు అందిస్తున్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ. రెండు లక్షల నుంచి రూ. పది లక్షలకు పెంచాలన్నారు. సమా వేశంలో ధర్మేందర్, శ్రీనివాస్, అఫ్జల్ బేగ్, మహేశ్వర్, మల్లయ్య, కాంతారావు, యాదగిరి, రవీందర్ గౌడ్, చంద్రశేఖర్, సురేందర్, గంగాకిష న్, టి శ్రీనివాస్, రత్నాకర్, రమేశ్, సనావుద్దీన్, సలీం, వేణు హరికృష్ణ, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపిక



సిరికొండ: రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు తూంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన పదకొండు మంది విద్యా ర్థులు ఎంపికైనట్లు పీడీ నాగేశ్ బుధవారం పేర్కొ న్నారు. కామారెడ్డిలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అం డర్–14 ఉమ్మడి జిల్లా ఎంపిక పోటీల్లో ప్రతిభ కన బర్చిన భరత్, జశ్వంత్, అరవింద్, శ్రీకాంత్, పవన్, శ్రీనిధి, అఖిల, రూపిక, అశ్విని, జలజ, పల్లవి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో ఈ నెల 29 నుంచి నిర్వహిం చే పోటీల్లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. అనం తరం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థు లను ఎంఈవో రాములు, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు అభినందించారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి



మల్లారంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్



సిరికొండలో మాట్లాడుతున్న డీసీపీవో

నిజామాబాద్ రూరల్/ ఇందల్వాయి/ సిరికొండ: బాల్య వివాహాలను నిర్మూలించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ సీతాకుమారి పేర్కొ న్నారు. బుధవారం మల్లారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కలి ్పంచారు. హెచ్‌ఎం రామ్మోహన్‌రావు మాట్లాడు తూ.. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలన్నారు. విద్యార్థులచే బాల్య వివా హాల నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయిం చారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్రవంతి, సుశీల, అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇందల్వాయి మండలంలోని కేజీబీవీలో బాల్య వివాహ ముక్త్ భారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అధికారులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వర్ష, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ, సువర్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాలు చేయడం నేరమని జిల్లా బాలల సంరక్షణ అధికారి చైతన్యకుమార్ అన్నారు. ఎక్కడైనా బాల్య వివా హాలు జరిగితే 1098కు సమాచారం అందించాలని కోరారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్లు నాగలక్ష్మి శారద, హెచ్‌ఎం సతీశ్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఇందల్వాయిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



డిచ్‌పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం సన్నరకం వడ్లకు క్వింటాలుకు రూ.500ల బోనస్ ఇవ్వడం సంతోషక రమైన పార్టీ నాయకుడు రాథోడ్ విఠల్ నాయక్ పేర్కొన్నారు. రైతులకు బోనస్ వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం డిచ్‌పల్లి మండలం నడిపల్లి తండాలో రైతులు, కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్, గులాబ్, మాంజి, మాన్ సింగ్, మోహన్, పండరి, బలరాం, షాదుల్లా, రాజే శ్వర్, సంతోష్, సంజు తదితరులు పాల్గొన్నారు.

రేపు శివపార్వతుల కల్యాణం

నిజామాబాద్ రూరల్: నగరంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 29న మాస శివరా త్రిని పురస్కరించుకొని సాయంత్రం6.30 గం టలకు శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించను న్నట్లు ఆలయ ఈవో శ్రీరాంరవీందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని కల్యాణ ఉత్సవాలను విజయవం తం చేయాలని కోరారు.

పాఠశాలల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న కమిషనర్

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం నగరంలోని ఖిల్లాలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇతర ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లా డారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని సిబ్బందికి సూచించారు.

భవానికి బంగారు పతకం



నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ కాకతీయ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థిని భవాని ఆకాశ్ ఫౌండేషన్స్ నిర్వహించిన స్కాలర్‌షిప్ పరీక్షలో గోల్డ్ మెడల్ అందుకుంది. పదో తరగతి చదు వుతున్న విద్యార్థిని భవానిని కాకతీయ డైరెక్టర్ సీహెచ్ రామోజీ అభినందించారు. భవాని విజ యంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు మంచి భవి ష్యత్తు ఉందని అన్నారు.

ఎయిడ్స్ నివారణలో యువత పాత్ర కీలకం



అవగాహన కల్పిస్తున్న డీఆర్పీ సుధాకర్

డిచ్‌పల్లి: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ హెల్త్ సైన్స్ ఎన్‌ఎస్‌ఎస్ బృందం బుధవారం డిచ్‌ప ల్లి మండలం బర్ధిపూర్ శివారులోని తిరుమల డెం టల్ కాలేజ్ లో రెడ్ రిబ్బన్ క్లబ్ ప్రోగ్రాం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్‌ఐవీ/ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం హెచ్‌ఐవీపై పెయింట్ వేసి ప్రతిభ చూపిన విద్యా ర్థులను అభినందించారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రతిభ శివకుమార్, హోప్ సంస్థ కోఆర్డి నేటర్ భవాని, వైఆర్ జీ కేర్ లింక్ వర్కర్ డీఆర్ పీ సుధాకర్, జోనల్ సూపర్ వైజర్ జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు జీవనభృతి ఇవ్వాలి



ధర్నా చేస్తున్న నాయకులు

సిరికొండ: వ్యవసాయ కార్మికులను విస్మరిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కార్మికులకు రూ. 12 వేల జీవన భృతిని అమలు చేయాలని ఏఐపీ కేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల రామకృష్ణ అన్నారు. వ్యవసాయ కార్మికులకు జీవన భృతిని అమలు చేయాలని డిమాండ్ చేస్తు సంఘం ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించి, తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. రమేశ్, దామోదర్, సాయారెడ్డి, కిశోర్, బాల్‌రెడ్డి, ఆశిష్, ఎర్రన్న, కైలాస్, బాబన్న, అనీస్, లింబాద్రి తది తరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో ఎదిగేలా కృషి చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేశ్ యువజన, క్రీడాశాఖ అధికారి ముత్తెన్నకు బుధవారం వినతిపత్రం అందజేశారు. సీఎం కప్–2024లో నిర్వహించి విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయాలన్నారు. సీఎం కప్పు నిర్వహణకు ప్రభుత్వం రూ.6 లక్షల నుంచి రూ.10లక్షల వరకు బడ్జెట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగంతో పాటు క్రీడలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర అభివృద్ధి ముందుకు సాగుతుందన్నారు. జిల్లా క్రీడల తేదీలను ప్రకటించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన క్రీడాశాఖ అధికారి సీఎం కప్ విజయవంతం చేయడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు దినేశ్, అనిల్ నాయకులు పాల్గొన్నారు.

అధునాతన వైద్యంపై అవగాహన కల్పిస్తాం

- ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు అజ్జ శ్రీనివాస్, విక్రంరెడ్డి
- ప్రమాణ స్వీకారం చేసిన నూతన కార్యవర్గం



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రారెడ్డి

నిజామాబాద్‌నాగారం: ప్రజలకు అందుబాటులో ఉంటు అధునాతన వైద్యంపై అవగాహన కల్పి స్తామని ఐఎంఏ నూతన అధ్యక్ష, కార్యదర్శులు అజ్జ శ్రీనివాస్, విక్రం రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో ఎన్నికైన జిల్లా నూతన కార్యవర్గం తో ఐఎంఏ జాతీయ మాజీ ఉపాధ్యక్షులు, రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఏలేటి రవీంద్రరెడ్డి బుధ వారం ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్ష, కార్యద ర్శులు అజ్జ శ్రీనివాస్, విక్రంరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన ఆరోగ్య శిబిరాలు నిర్వహిం చి ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొంటామని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వైద్య మండలి వైస్ చైర్మన్ శ్రీనివాస్, వైద్యులు బండారి రాజ్‌కు మార్, విష్ణు, దామోదర్ రావు, శ్రీశైలం, బొద్దుల రాజేంద్ర ప్రసాద్, శ్రీహరి, రామ్‌మోహన్‌రావు, సుభాష్, వినోద్ కుమార్‌గుప్తా, డీఎల్‌ఎన్ స్వామి, సాంబశివ రావు, శివ ప్రసాద్, ఆకుల విశాల్, ఓ విక్రం రెడ్డి, ఈ హరీశ్ స్వామి, శ్రీధర్‌రావు, అర్చన, గ్రీష్మా, రాజేందర్ సూరినీడు, రాజేష్, రషీద్ అలీ, ఫరీద బేగం, నాగార్జున, మురళీ కృష్ణా, గోవింద్, సిర్ప కృష్ణ, వేణు గోపాల్, దీపక్ రాథోడ్, రవితేజ, వైద్యులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

మహిళాశక్తి కార్యక్రమాలపై దృష్టిసారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం మారుతి

మోపాల్: రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభ్యున్న తికి అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాలపై దృష్టి సారించాలని ఐకేపీ డీపీఎం మారుతి, ఏపీఎం ఎస్ మోహన్ సూచించారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య ఈసీ సభ్యుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ సంఘాల పనితీరుపై చర్చించారు. మెరుగైన రుణ మంజూరు పద్ధతులు, సంఘ సభ్యుల భాగస్వామ్యంతో వసూలు చేసే విధానం, తదితర అంశాలను తీర్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహిళాశక్తి కార్య క్రమాలు గ్రామాల్లో విస్తృతంగా అమలయ్యేలా చూడాలని, బ్యాంకు లింకేజీ వితరణ డిసెంబర్ 9లోపు వందశాతం చేయాలన్నారు. పాడి రైతులు, నాటు కోళ్లు పెంచుకునే వారికి చేయూత అందిం చాలని సూచించారు. సమావేశంలో 29 గ్రామ సం ఘాల అధ్యక్షులు, సీసీలు, ఎంఎస్ సిబ్బంది పాల్గొ న్నారు.

ఖాళీ సీట్లను భర్తీ చేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెయూలోని వివిధ పీజీ కోర్సు ల్లో ఖాళీగా ఉన్న సీట్లను వెంటనే స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించి భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎ స్‌యూ, టీజీవీపీ, ఎస్‌ఎఫ్‌ఎస్ విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం వర్సిటీ పరిపాలనా భవ నంలోని వీసీ చాంబర్ ఎదుట వినూత్న రీతిలో ఖాళీ ప్లేట్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యా ర్థి సంఘాల నాయకులు పుప్పాల రవి, కర్క గణేశ్, బొబ్బిలి కల్యాణ్, అఖిల్, శివ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల పేద, మధ్య తరగతి విద్యార్థు లు ఉన్నత విద్యనభ్యసించటానికి 2006లో తెలం గాణ యూనివర్సిటీ ఏర్పాటైందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తుంటే ఉన్నత విద్యామండలి, యూనివర్సిటీల వైస్ చాన్స లర్లు ఆయా కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేయ కపోవటం సిగ్గుచేటన్నారు. అనంతరం వీసీ యాద గిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. ఖాళీ సీట్లను భర్తీ చేయవద్దని ఉన్నత విద్యామండలి నుంచి తమకు లేఖ వచ్చిం దని తెలిపారు. ఈ విషయమై జిల్లా అధికార పార్టీ నాయకులు స్పందించి విద్యార్థులకు న్యాయం జరి గేలా చూడాలని నాయకులు డిమాండ్ చేశారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,000	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	72,820	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	36	60	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	40
జీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	50
బీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మెకానిక్ రాకీ (తెలుగు)-10.30 10.20, దేవకినందన వాసుదేవ(తెలుగు)-1.30 7.30, లక్కీ భాస్కర్(తెలుగు)-4.30
స్క్రీన్-3	అమరన్ (తెలుగు) - 10.20, 7.30, 10.30, జిబ్రా (తెలుగు) - 1.30, మెకానిక్ రాకీ (తెలుగు) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ (తెలుగు) - 12.00, 3.30, 7.00, 10.30
స్క్రీన్-2	మెకానిక్ రాకీ (తెలుగు) - 11.45, 3.00, 6.15, 9.30
స్క్రీన్-3	మందిర (తెలుగు) - 10.45, కనక మహాలక్ష్మి (తెలుగు) - 1.30, క (తెలుగు) - 4.00, జిబ్రా(తెలుగు)-7.15 10.40
స్క్రీన్-4	లక్కీ భాస్కర్ (తెలుగు) - 1.00, 7.05, దేవకి నందన వాసుదేవ (తెలుగు) - 4.15, 10.20
లలితామహల్	దేవకి నందన వాసుదేవ (తెలుగు)
దేవి	మెకానిక్ రాకీ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)